
www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 1 జనవరి 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యుల ప్రచారం



ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ రూరల్ నియోజకవర్గంలోని 2వ డివిజన్‌లో గడపగడపకు, జన్నత్ హుస్సేన్ నగర్, నరుకూరు సెంటర్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ వారి కుమార్తెలు లక్ష్మీ హైందవి, సాయి వైష్ణవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని కోరారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసేందుకు ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని మరో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జనం కోసం జనసేన.. 'బాబుకు భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు ఉమ్మడి ప్రచారం చేస్తున్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, ఆ పార్టీ నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, టిడిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణతో కలిసి ఆదివారం 45 వ డివిజన్‌లో ప్రచారం చేశారు.

నూతన ఆశలతో.. వడివడిగా అడుగులు..

కాలం పరుగులు పెడుతోంది...ప్రజల జీవన విధానం రోజు రోజు భారంగా మారుతొంది. జీవితం మీద కోటి ఆశలు పెట్టుకుంటున్నారు. యువత ఉద్యోగం, ఉపాధి కోసం ఎదురుచూస్తోంది. పాలకుల విధానాలు ప్రజలకు భారంగా మారుతున్నాయి. నూతన సంవత్సరం వస్తే తమ బతుకులు మారుతాయని, ఈ ఏడాది నుంచైనా బాగుంటామని ఆశపడుతున్నారు. మళ్లీ కరోనా కలకలం రేగుతోంది. రానున్న రోజులైనా బాగుండాలని ప్రజలు కోరుకుంటున్నారు. నేడు జిల్లా వ్యాపితంగా ప్రజలు నూతన సంవత్సర వేడుకులు జరుపుకుంటున్నారు.



ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నూతన సంవత్సరం వస్తుందంటే ప్రజలు నూతన ఆలోచనలు చేస్తారు. ఈ రోజు నుంచైనా బాగుండాలని చూస్తారు. ప్రభుత్వ విధానాలు ప్రజలు కోలుకోలేని స్థితికి తీసుకెళ్తున్నాయి. గత ఏడాది అతివృష్టి, అనావృష్టి, తుపాన్లు, కరువుతోపాటు పెరిగిన నిత్యవసర ధరలతో కుటుంబాలు ఆర్థిక భారాల్లో ఉండిపోయాయి. చదువుకున్న యువతకు ఉద్యోగం, ఉపాధి కరువైయింది. ఇదే సమయంలో యువత చెడుమార్గం పడుతోంది. మద్యం, డ్రగ్స్, గూండాగిరి, ఆకతాయిలు మారిపోతున్నారు. చేతిలో పనుంటే ఆ వ్యాపకంలో ఉండిపోతారు. ఖాళీగా ఉంటే చెడు అలవాట్లుకు బానిసలుగా మారిపోతారు. పెట్రోల్, డీజిల్ ధరలకు రెక్కలు రావడంతో అన్నింటిలో భారంగా మారిపోయింది. ప్రభుత్వం చెబుతున్న చిరునవ్వులు ఎవ్వరి మొహాల్లో కనిపించడం లేదు. ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యలపై పోరాటం సాగిస్తున్నారు అంగన్‌వాడీలు, ఆశాలు, మున్సిపల్ కార్మికులు నిరవధిక ఆందోళనలు కొనసాగిస్తున్నారు. పాలకులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నారు. రైతుల పరిస్థితి బాగుగా ఏమీ లేదు. 2024 ఎన్నికల సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజామోదమైన పాలన అందించాలని కోరుతున్నారు. ధరలు అందుబాటులో ఉండడం, కనీసవేతనాలు ఇవ్వడం వంటి చిరు ఆశలతో నూతన సంవత్సరంలోకి అడుగులు పెడుతున్నారు. ప్రజలు , కార్మికులు, యువత, విద్యార్థులు, మహిళల ఆశలు పూర్తి కావాలని నూతన సంవత్సరంలోనైనా కలనెలవేరాలని కోరుకుంటున్నారు.

పట్టుసడలని అంగన్‌వాడీల ఉద్యమం

20వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె -పలుచోట్ల వినూత్న రీతిలో నిరసన



నెల్లూరులో ఎద్దుకు వినతిపత్రం అందజేసి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి -నెల్లూరు :హామీల అమలు కోరుతూ అంగన్ వాడీలు చేస్తున్న ఉద్యమం పట్టుసడలేదు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె 20వ రోజుకు కొనసాగింది. ఆదివారం ఐద్వా జిల్లా కమిటీ అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపింది. మైపాడు రోడ్డులోని సత్యనారాయణ పురం సెంటర్‌లో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అర్బన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు దున్నపోతుకు వినతిపత్రం అందజేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, నగర కార్యదర్శి కత్తి పద్మాలు మాట్లాడుతూ గడిచిన 20 రోజుల నుంచి సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ఈ ప్రభుత్వానికి కనికరం లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. చాలీచాలని జీతాలతో గొడ్డు చాకిరి చేస్తున్న అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు ఈ ప్రభుత్వం ముందుకు రాకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. అంగన్‌వాడీల సమస్యలపై ఈ ప్రభుత్వం వెంటనే స్పందించాలని, కష్టపడి పనిచేసే వారి కడుపులు కొట్టే విధానానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం స్వస్తిపలకాలని హితవు పలికారు. సలహాదారుల మాటలు పక్కనపెట్టి, ముఖ్యమంత్రి నేరుగా జోక్యం చేసుకొని అంగన్‌వాడీల సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. ఐద్వా సంఘం నాయకులు శైలజ, బి.రజని, రమ అంగన్వాడీ యూనియన్ నాయకు లు సిలార్బి, సునీత, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బి.పి నరసింహ, సిఐటియు నాయకులు చిరంజీవి, బి.రాంబాబు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు :సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పడంపై దున్నపోతుకు అర్జీ ఇచ్చి అంగన్‌వాడీలు వినూత్నరీతిలో నిరసన తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్లసాధన కోరుతూ జరుగుతున్న 20వ రోజు సమ్మెలో బాగంగా ఆదివారం నరుకూరులో అంగన్‌వాడీలు దున్నపోతుకు అర్జీ అందజేసి నిరసన తెలిపారు. అంగన్‌శాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రెహనాబేగం మాట్లాడుతూ సిఎం జగ న్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచార పాదయాత్రలో అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనం పెంచుతానని మాట ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లయినా ఇప్పటి వరకూ ఆ హామీని అమలు చేయలేదన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను అమలు చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు మారుబోయిన రాజా, భోజన కార్మికులు తదితరులు పాల్గొ న్నారు.



తోటపల్లి గూడూరు మండలంలో..

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ



లింగసముద్రంలో...

ప్రజాశక్తి-కందుకూరు

ప్రజాశక్తి ప్రచురించిన నూతన సంవత్సరం (2024) క్యాలెండర్‌ను ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆవిష్కరించారు. మహీధర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కందుకూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తోకల కొండయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గేరా మనోహర్, కందుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ద్వారకా రాణి, ప్రజాశక్తి కందుకూరు విలేకరి నరాల కోటేశ్వరరావు, ప్రజాశక్తి కందుకూరు డివిజన్ ఇన్‌ఛార్జి ఇ మహేశ్వరరావు, శింగరాయకొండ ప్రజాశక్తి విలేఖరి పి రవికుమార్, కందుకూరు ప్రజాశక్తి ఏజెంట్ సాధు పవన్ కుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - లింగసముద్రం** :ప్రజాశక్తి దినపత్రిక 2024 క్యాలెండర్‌ను వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి ఆదివారం సాయంత్రం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆవిష్కరించారు. విలేకరి చల్లి కొండలరావు, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ షఫీ, వైసిపి నాయకులు సూరం కొండారెడ్డి, వెన్నపూస కొండారెడ్డి పాల్గొన్నారు.



కందుకూరులో...

'ఎస్‌ఎస్‌ఎ' ఉద్యోగుల సమ్మె



మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి హజరత్తయ్య

ప్రజాశక్తి-నెల్లూరు :సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 12వ రోజుకు చేరింది. ఆదివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగుల ధర్నా శిబిరం వద్దకు ఎపిటిఎఫ్ జిల్లా నాయకులు వచ్చి సంఘీభావం తెలిపారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి నాయకులు మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి రాష్ట్ర నాయకులను చర్చలకు పిలిచి న్యాయమైన సమస్యలపై స్పందించకపోవడం దారుణమన్నారు తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు కూడా సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఎపిటిఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ ఎన్నో నెల నుంచి జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. వారు ఉద్యోగులకు రూ. 10 వేలు సాయం అందజేశారు. విడవలూరు యుటిఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ , అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను పరిష్కరించాలన్నారు. వారు కూడా ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులకు రూ. 10,500లు ఆర్థిక సహాయంగా అందజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు జిల్లా ఉపాధ్యాయ సంఘం (అపస్) సంఘీభావం తెలిపింది. సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

'టిఆర్ఆర్' అధ్యాపకుడికి డాక్టరేట్



రామాంజనేయులు, అధ్యాపకులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న డి రామాంజనేయులుకు శ్రీకష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం వారు డాక్టరేట్ అందజేశారు. రామాం జనేయులు,"క్విట్ ఇండియా ఉద్యమం యొక్క చారిత్రక అధ్యయనం, నూతన దక్పథంతో పరిశీలన' అను అంశంపై చేసిన పరిశోధనకు గానూ డాక్టరేట్ అందుకున్నారు. ఈ పరిశోధన ప్రొఫెసర్ కె మల్లికార్జున రెడ్డి పర్యవేక్షణలో జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్, అధ్యాపక బందం రామాంజనేయులు అభినందించారు. టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొత్తం 25 మంది అధ్యాపకులు డాక్టరేట్ డిగ్రీలు కలిగి ఉన్నారని, వారి అనుభవాన్ని విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని కోరారు.

ఘనంగా పోతురాజు స్వామి పొంగళ్లు

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని పోతురాజు స్వామి గుడి వద్ద నెల పొంగళ్ల కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. గ్రామ దేవతల వారసత్వ ధర్మకర్త దివి లింగయ్య నాయుడు పర్యవేక్షణలో స్వామివారి కార్యక్రమాలు జరిగాయి. స్థానిక ముత్త రాశిపాలెం ఆచార దేవర ఇంటి నుంచి భోణం పొంగళ్లు పెట్టి అక్కడ నుంచి ఊరేగింపు నిర్వహించి పోతురాజు స్వామికి పొంగళ్ళు చెల్లించారు.పోతురాజు స్వామి ఆచార కార్యక్రమాలను సమర్ధవంతంగా చేసిన విధ్యావస్తుడు గొట్టిముక్కల గోవర్ధన్, కన్నమనీడు పల్నాటి చెన్నయ్య, రాధయ్య, పూజారులు మాల్యాద్రి, రామరాజు, గ్రామ పోతురాజు లకు దివి లింగయ్య నాయకుడు, పిడికిటి వెంకటేశ్వర్లు శాలువాతో సన్మానించారు. పోతురాజు స్వామి కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న చికెన్ సెంటర్ సురేష్ రెడ్డి కి నిర్వాహక కమిటీ సత్కరించింది. మాదాల మాల్యాద్రి, మంగపాటి కష్టయ్య, పల్నాటి వీరుల ఆచారస్తులు చక్కా వెంకట కేశవరావు, చక్కా చెన్నకేశవరావు (శ్రీ లక్ష్మీ వాచ్), చక్కా సుబ్రహ్మణ్యం, మోసంగి ప్రసాద్, పిన్నంరాజు ప్రభాకర్ ఉన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ




తోటపల్లిగూడూరు : మండలంలోని ఇస్కపాలెం సెంటర్లోని క్రైస్తవ ఆరా ధన మందిరంలో ఆదివారం 2024 క్రైస్తవ న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఫెలోషిప్ చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థల చైర్మ న్, పాస్టర్ కుందవారం బాబి ఇమ్మానుయేల్ క్యా లెండర్ ను ఆవిష్కరించారు.క్యాలెండర్లను అన్నా చెల్లెళ్ళు జాన్, జాస్మిన్‌లు చర్చిలోని సంఘస్తులకు బహుమానంగా అందజేసినట్లు ఇమ్మానుయేల్ తెలిపారు.

సర్టిఫికెట్లు అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వ సర్వీసు పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు, జీవన్ ప్రమాణ్ లైఫ్ సర్టిఫికేట్లు ఆన్‌లైన్ పద్ధతిలో ఫిబ్రవరి 29వ తేదీలోగా ప్రభుత్వానికి అందజేయాలని ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌పివిఎన్ మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షనర్ల సౌకర్యార్థం భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్స్ సంక్షేమ భవన్‌లో లైఫ్ సర్టిఫికేట్లను అన్‌లైన్‌లో నమోదు చేసుకొనేందు సదుపాయం కల్పించామన్నారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ఎం గౌస్ పేర్కొన్నారు.

జనసేన కార్యకర్తలకు గుర్తింపు

నెల్లూరు అర్బన్ :జనసేన పార్టీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తకు కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని జనసేన జిల్లా కార్యాలయంలో నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబుతో కలిసి పలువురికి నియామక పత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ నెల్లూరు నగర జనసేన ఆధ్వర్యంలో పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న 15 మంది నగర కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, 20వ డివిజన్ ఇన్‌ఛార్జిలను నియమించారు. జనసేన పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందన్నారు. నూతనంగా నియమించబడిన వారు పార్టీ గెలుపు కోసం కషి చేయాలని పిలుపునిచ్చారు. 20 వ డివిజన్ ఇన్చార్జిగా భార్గవ్ , నగర కార్యదర్శులుగా ప్రతాప్ , సునీత ,మహేష్ సింగ్ , వినయ్ , కార్తీక్ .. సంయుక్త కార్య దర్శులుగా మణికంఠ , సదాశివం, అమీర్ జాన్ , వంశీ తదితరులను నియమించారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్రామిరెడ్డి జిల్లా కార్యదర్శి షేక్ అలియా నగర ప్రధాన కార్య దర్శులు కాంతర్ , కరీం నగర ఇంచార్జులు పవన్, అనుదీప్ , శ్రీనివాస్ ముదిరాజ్ , శనివారపు అజయబాబు , శ్రీమంతుల కిషోర్ ఉన్నారు.



కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



నెల్లూరు నగరంలో..

ప్రజాశక్తి-నెల్లూరు

తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేస్తున్న మునిసిపల్ కార్మికుల సమ్మె ఆదివారం నాటికి 6వ రోజుకు చేరింది. ఈ సమ్మెను భగ్నం చేసేందుకు కార్పొరేషన్ అధికారులు కార్మికులపై కక్ష సాధింపులు, బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారు. అందులో భాగంగా ఆదివారం విధుల నుంచి తొలగిస్తామంటూ 12 మందికి నోటీసులు జారీ చేశారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మెకు ఐద్వా, డివైఎఫ్ఐ నాయకులు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర కమిటీ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నున్న స్వతంత్ర పార్క్ నుంచి వి ఆర్ సి సెంటర్

ఐద్వా, డివైఎఫ్ఐ మద్దతు

వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం అక్కడ ధర్నా చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సంఘటితంగా కార్మికుల సమ్మె చేస్తున్నారన్నారు. సమస్యలకు పరిష్కారం చూపకుండా బెదిరింపు చర్యలకు పాల్పడుతూ నోటీసులు జారీ చేయడం సరికాదన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్ బి, డి వై ఫ్ ఐ నగర కార్యదర్శి బిపి నరసింహ, మునిసిపల్ వర్కర్స్ నాయకులు అశోక్, సునీల్, కష్ణ, బాలు, మరియమ్మ,కొండమ్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

రూరల్లో అర్ధనగ్న ప్రదర్శన

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలంటూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న సమ్మెలో భాగంగా, ఆరో రోజు ఆదివారం ముత్తుకూరు బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య, సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్ మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం సమస్యను మరింత జఠిలం చేస్తుందన్నారు. అందులో భాగంగా పోటీ కార్మికులను దించి కార్మికులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా దళిత, గిరిజనులు అయినటువంటి మున్సిపల్ కార్మికులు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల మొండిగా వ్యవహరిస్తే, పోరాటాలని మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు సుజాతమ్మ, దేశ మూర్తి, భారతి, వజ్రమ్మ, చిట్టిబాబు ఉన్నారు.




నెల్లూరు రూరల్లో..

యథేచ్ఛగా డీజిల్ అక్రమ వ్యాపారం

పోలీసుల అండదండలు

ప్రజాశక్తి- ఉలవపాడు : మండలంలో జాతీయ రహదారి వెంట డీజిల్ అక్రమ కొనుగోలు కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఈ అక్రమ వ్యాపారానికి పోలీసుల అండ దండలు ఉండటంతో రహదారి పైన కొనుగోలు కేంద్రాలు రోజుకొకటి చొప్పున పెరు గుతున్నాయి. జాతీయ రహదారిపై ప్రయాణించే ట్యాంకర్లు, లారీల నుంచి అక్రమంగా డీజిల్ తక్కువ ధరకు కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నారు. కరేడు ర్యాంపు నుంచి వీరేపల్లి వరకు ఉన్న 16 కొనుగోలు కేంద్రాలలో అక్రమ వ్యాపారం జోరుగా జరుగుతుండటంతో కొత్త కేంద్రాలు ఏర్పాటు చేయటానికి ముందుకు వస్తున్నారు. పోలీసులతో కుదిరిన ఒప్పందంతో పట్ట పగలు డీజిల్ కొనుగోలు వ్యాపారం జరుగుతోంది. ఉలవపాడు పోలీసులకు నెలవారీ మామూళ్ల కింద ఒక్కొక్క బంకు వారు 16వేలు ,పోలీస్ వాహనానికి 10లీటర్ల డీజిల్ చెల్లించే విధంగా ఒప్పందం కుదిరింది. సోషల్ మీడియా పేరుతోకొందరు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. పోలీసుల వసూళ్లలో కొంత జిల్లా అధికారులకు కూడా వెళు న్నాయని బంకుల యజమానులకు చెప్పి మరీ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. డీజిల్ అక్రమ వ్యాపారంపై అధికారుల సీత కన్ను పోలీసులకు వరంగా మారింది.



పట్ట పగలు లారీ నుంచి డిజల్ కోనుగోలు చేస్తున్న వ్యక్తి




జాతీయ రహదారిపై వీరేపల్లి వద్ద డిజల్ కోనుగోలు కేంద్రం

టిడిపి ప్రభుత్వంలో ముస్లిముల అభివృద్ధి : ఇంటూరి

పలువురు పార్టీలో చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి ప్రభుత్వంలోనే కందుకూరు నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ అభివద్ధి జరిగిందన్నది అక్షరసత్యమని టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని 18వ వార్డు ఉర్దూస్కూల్ వద్ద ముస్లిములతో నాగేశ్వరరావు ఆత్మీయ సమావేశం ఆదివారం ఏర్పాటుచేశారు. ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. యువకులు ఎంత ఉత్సాహంతో నాగేశ్వరరావుకి స్వాగతం పలికి అభి మానాన్ని చాటుకున్నారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో వందల మందికి సంక్షేమ అభివద్ధి ఫలాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ముస్లిములపై నిజంగా ప్రేమ ఉంటే, షాదీఖానా నిర్మాణం ఎందుకు మొదలు పెట్టించలేదని ఎంఎల్ఎ మహీధర్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇంటూరి నాగేశ్వరరావు గారి సమక్షంలో... షేక్ హాజీ బాషా, షేక్ షాజహాన్, ఇంకా పలు కుటుంబాల వారు టిడిపిలో చేరారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు నగర జయకష్ణ, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జెనిగర్ల నాగరాజు, వార్డు నాయకులు, మాజీ కౌన్సిలర్ ఈదర రవణమ్మ, జియావుద్దీన్, ఫాజిల్, రావి జాలయ్య, చంటి, నాగరాజు నాయకులు షేక్ రఫీ, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, షేక్ సలాం, షేక్ రూబీ, చుండూరి శీను, వెంకటకష్ణ, పులి నాగరాజు, షేక్ ఫిరోజ్, ముప్పవరపు వేణు ఉన్నారు.



భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :"ఆకలికి అందరూ బంధువులే" అనే నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం దాతల సహాయంతో పట్టణంలోని పేదలు, వద్ధులను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందేజేశారు. ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్, ప్రెసిడెంట్ సాజిద్,ట్రెజరర్ హఫీజ్, ఇన్‌ఛార్జి అయూబ్ ఖాన్ పఠాన్ పాల్గొన్నారు.

ప్రజలు సంతోషంగా ఉండాలి : ఎంపిపి

ప్రజాశక్తి - లింగసముద్రం :నూతన సంవత్సరం వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకోవాలని లింగసముద్రం మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య మండల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



పెన్నా కృష్ణయ్య, ఎంపిపి

రాష్ట్రంలో అరాచక పాలన : పొంగూరు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆంధ్రాలో బ్రిటీష్ పాలన కన్నా ఘోరంగా పాలన సాగుతోందని, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి, నగర టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ విమర్శించారు. నెల్లూరు నగరంలోని 6వ డివిజన్ ఉడ్ హౌస్ సెంటర్ తదితర ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు వారికి ఘన స్వాగతం పలికారు. టిడిపి ప్రభుత్వం చేపట్టిన అభివద్ధిని తెలియజేస్తూ...వైసీపీ అరాచకాలను వివరించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అనీల్‌కుమార్ యాదవ్‌కు దమ్ముంటే నెల్లూరు నగరం నుంచి పోటీ చేయాలని సవాల్ విసిరిరారు. నగర అధ్యక్షుడు మామిడాల మధు,6వ డివిజన్ అధ్యక్షుడు కొండ ప్రవీణ్, డివిజన్ ఇన్‌ఛార్జి పూర్ణ,జనరల్ సెక్రటరీ సాయి,యూనిట్ ఇన్‌ఛార్జి నరహరి, రామకష్ణ, బూత్ కన్వీనర్ రవి,రాజేశ్వరి ఉన్నారు.




'అమరావతి' విద్యార్థుల ప్రతిభ

పొదలకూరు : నెల్లూరులోని అమీర్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఎనిమిదో జాతీయస్థాయి చిత్రకళ పోటీల్లో పొదలకూరు అమరావతి స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి అవార్డులు అందుకున్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో మండలంలో స్థాయిలో వివిధ పాఠశాలల విద్యార్థులు పోటిల్లో పాల్గొన్నారు. తమ పాఠశాల విద్యార్థులు అవార్డులకు ఎంపికవడం పట్ల అమరావతి స్కూల్ కరస్పాండెంట్ సురేష్ ఆనందం వ్యక్తం చేశారు. తమ పాఠశాల నుంచి సుమారు 20 మంది విద్యార్థులు బాల చిత్రకలసరి (గోల్డ్ మెడల్)అవార్డులను అందుకున్నట్లు తెలిపారు. ఈ అవార్డులను నెల్లూరులోని టౌన్ హాలులో ఆదివారం ముఖ్య అతిథులుగా అమరావతి కష్ణారెడ్డి పాల్గొని విద్యార్థులకు అవార్డులు అందజేశారు. అనంతరం విద్యార్థులను పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు అభినందించారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు : మానుగుంట

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024లో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ పర్వదినాన్ని వైభవంగా జరుపు కోవాలని ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు.



ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

నూతన సంవత్సరం(2024) ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని టిడిపి నాయకులు పారిశ్రామిక వేత్త కోటపాటి జనార్ధన్ రావు ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.


'ఇంటూరి' శుభాకాంక్షలు

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు, టిడిపి కుటుంబ సభ్యులకు టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కొత్త ఏడాదిలో అందరి కలలు సాకారం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

రాజేష్ శుభాకాంక్షలు

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు టిడిపి నెల్లూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024లో ప్రతి కుటుంబానికి మంచి జరగాలని ఆకాంక్షించారు.

సంతోషం వెల్లివిరియాలి : కంచర్ల శ్రీకాంత్



కంచర్ల శ్రీకాంత్, ఎంఎల్‌సి

ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలిపారు. 2024లో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

నెల్లూరు అర్బన్ : ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

ప్రత్యామ్నాయ కార్మికులను నియమించుకుంటాం..

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని సిఐటియు యూనియన్‌కు సంబంధించిన మున్సిపల్ పారిశుద్య కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నందున ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సూచన మేరకు పట్టణ ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ప్రత్యామ్నాయంగా రోజువారీ కూలీలను నియమించుకొని పారిశుద్య పనులకు ఆటంకం కలుగకుండా చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన ఛాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పారిశుద్య పనులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ఆయా వార్డుల పరిధిలోని సచివాలయ వలంటీర్లకు, శానిటేషన్ సెక్రటరీలకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు లేదా మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేయాలన్నారు. ఎంఎల్ఎ సూచన మేరకు పురపాలక సంఘ పరిధిలోని సెంట్రల్ డివైడర్‌లో ఉన్న ఆర్నమెంటల్ లైటింగ్ వేయించడానికి చర్యలు తీసుకోబోతున్నామన్నారు. అమృత్ పథకం పనులు పూర్తైన పట్టణంలోని ప్రతి ఇంటికి నీటి సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజలు సహకారంతో పన్నులు చెల్లించి, కావలి పట్టణాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఎంఎల్ఎ సూచన మేరకు పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించడానికి పార్కింగ్ స్పేసులను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. మున్సిపల్ తరుపున కావలి పట్టణ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.


మాట్లాడుతున్న కమిషనర్ శ్రావణ్‌కుమార్

ముద్దుకృష్ణమరాజు నియామకం



ప్రజాశక్తి-సీతారామపురం : వైసిపి జిల్లా యువజన విభాగ సంయుక్త కార్యదర్శిగా సీతారామపురానికి చెందిన పాలగిరి ముద్దుకృష్ణమరాజును నియమిస్తున్నట్లుగా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం బ్రాహ్మణపల్లిలోని ఆయన నివాసంలో ముద్దుకృష్ణమరాజు కలిసి రాజగోపాల్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వైసిపి మండల యూత్ అధ్యక్షులుగా సీతారామపురానికి చెందిన కసుమర్తపూడి పవన్‌కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీగా పదవిని కల్పించిన ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి అదేవిధంగా తనకు పదవికి సహకరించిన మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి గెలుపు కోసం యువతను కలుపుకొని పోయి శక్తి వంచన లేకుండా పని చేస్తానని ఉదయగిరి నియోజకవర్గంలో ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించడానికి కృషి చేస్తానన్నారు.

కలెక్టర్, జెసి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఎం.హరి నారాయణన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నిరంగాల్లో జిల్లా ముందంజలో ఉండి స్ఫూర్తిగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ నూతన సంవత్సరం ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు లభించి ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.


అట్రాసిటీ కేసు విచారణ



ప్రజాశక్తి-ఉదయగిరి : ఎస్‌సి ఎస్‌టి కేసుపై కావలి డిఎస్‌పి ఎం.వెంకటరమణ విచారణ చేపట్టారు. ఆదివారం ఉదయగిరి పట్టణంలో రెండు రోజుల క్రితం వైసిపి, టిడిపి శ్రేణుల మధ్య జరిగిన దాడుల్లో పలువురిపై ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉదయగిరి పంచాయతీ బస్టాండ్‌లో జరిగిన దాడి ప్రాంతంలో సిఐ గిరిబాబు తమ సిబ్బందితో విచారణ చేపట్టారు. ఘటన ప్రాంతంలో ఉన్న దుకాణదారులు యజమానులను పిలిచి జరిగిన ఘటనపై వివరాలు ఆరా తీశారు. ఆయనవెంట సీతారాంపురం ఎస్ఐ స్వామి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో వెలుగు నిండాలి

- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వేమిరెడ్డి దంపతులు



ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలను అందించాలని రాజ్యసభ సభ్యులు, జిల్లా వైసిపి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ ప్రశాంతి రెడ్డి దంపతులు ఆకాంక్షించారు. న్యూ ఇయర్ సందర్భంగా జిల్లా ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. గత తప్పులను సరిదిద్దుకోవడానికి, నూతన లక్ష్యాన్ని సాధించడానికి కొత్త సంవత్సరంతో మరో అవకాశం వచ్చిందన్నారు. నూతన ఏడాదిలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలన్నారు. నూతన సంవత్సరం 2024 ప్రజల జీవితాల్లో గుర్తుండిపోవాలన్నారు. గతేడాదిలో జరిగిన మంచి కన్నా మరింత మేలు కలగాలని వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. పాత చేదును మరిచి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికి విజయం వైపు అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

- ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కొత్త ఆశలు, ఆకాంక్షలతో 2024వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరమంతా తనపై చూపిన విశ్వాసం, ప్రేమాభిమానాలు, ఆదరణకు ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మీ ప్రోత్సాహం, సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గంలో అనితర సాధ్యమైనటువంటి సంక్షేమాభివృద్ధి పనులను సాధించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతిఒక్క కుటుంబంలోనూ ఆనందం నింపే సంవత్సరంగా 2024 గుర్తుండి పోవాలని ఆకాంక్షిస్తూ.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

దుస్తులు పంపిణీ



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడు ఎస్‌టి కాలనీలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిరుపేద కుటుంబాల సభ్యులకు నూతన దుస్తులు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని, సకాలంలో వర్షాలు పడి పాడి పంటలతో రైతాంగం సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తాతపూడి కళావతి, తాతపూడి ఆకాష్, తాతపూడి రాజశేఖర్, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

మహిళ మెడలో చైను అపహరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు : పొలంలో గడ్డి కోస్తుండగా మహిళ మెడలో ఉన్న గొలుసు లాక్కొని వెళ్లిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ కె.సుమన్ తెలిపిన వివరాల మేరకు.. వరికుంటపాడుకు చెందిన సీతారావమ్మ తన పొలంలో గడ్డి కోస్తుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఆమె వద్దకు వచ్చి గొలుసు లాక్కొని పరారయ్యారన్నారు. సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వెంకటరమణయ్య ఎన్నిక



ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని పాతాళ్లపల్లి గ్రామానికి చెందిన కసనగ వెంకట రమణయ్యను ఎపిసిసి హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా జాతీయ అధ్యక్షులు వరించర్ కుమార్ పూల్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ మద్దులేటి, రాష్ట్ర అధ్యక్షులు పిడుగు చంద్రయ్య ఎన్నికున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా బోయ మద్దులేటి మాట్లాడుతూ కసనగ వెంకట రమణయ్య జిల్లాలో ప్రజలకు ఎంతో దగ్గరగా ఉంటూ ఆయన చేస్తున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలు గుర్తించి ఆయనకు పదవి ఇవ్వడం జరిగిందని, వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం కసనగ వెంకట రమణయ్య మాట్లాడుతూ నా పైన వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన తనకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా శ్రీనివాస కళ్యాణం

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని శ్రీ గుర్రం శ్రీరాములుశెట్టి కళ్యాణ మండపంలో మార్గశిర మాస బహుళ పంచమి ఆదివారం పంచాహ్నిక బ్రాహ్మణ జాగృతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం కార్యక్రమాన్ని సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు భవాని ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి నారాయణ మూర్తి, సంయుక్త కార్యదర్శి సుబ్బు ప్రసాద్, కన్వీనర్ వెంకటరమణారెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల నిరసనలు


గంతలు కట్టుకొని మోకాళ్లపై కూర్చొని నిరసన

ప్రజాశక్తి-కావలి రూరల్

మున్సిపల్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని ఆదివారం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు తురక సీనయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె ఆరు రోజులుగా జరుగుతుందని తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని సమ్మె చేపట్టామని ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా మా సమస్యలు పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా తమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని అయినా పర్మినెంట్ చేయలేదని వేతనం రూ.26వేలు ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వలేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ విధానం అమలు చేయాలని ఇంకా మరికొన్ని డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నామన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.పెంచలయ్య, ఎం.బాలయ్య, యూనియన్ నాయకులు ఒంగోలు రమేష్, త్రిమూర్తులు, రాంబాబు, కె.బాబు, కె.క్రాంతికుమార్, మహిళా నాయకులు పి.అనిత, కె.రాజేశ్వరి, నారాయణమ్మ, రాజ్యలక్ష్మి, జ్యోతి, వెంకమ్మ, గద్దె రాగమ్మ, తదితర కార్మికులు పాల్గొన్నారు.

అర్ధనగ్నంగా మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని మున్సిపల్ కార్మికుల సమ్మె 6వ రోజు సమ్మెలో భాగంగా ఆదివారం అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. వారికి మద్దతుగా సిఐటియు గౌరవాధ్యక్షులు కొప్పోలు డేవిడ్‌రాజు నిలిచి సమ్మెలో పాల్గొన్నారు. 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మున్సిపల్ కార్మికులు తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరోధిక సమ్మె కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల నాయకులు నాగేంద్ర, రిజ్వాన్, గురవయ్య, రూబెన్, తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో అర్ధనగ్న ప్రదర్శన

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉదయగిరి

మత్తు పదార్థాల నిర్మూలనకు వాల్ పోస్టర్లను కావలి డిఎస్‌పి వెంకటరమణ, సిఐ వి.గిరిబాబు ఆవిష్కరించారు. ఆదివారం స్థానిక సిఐ కార్యాలయం ఆవరణంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన ఈ సందర్భంగా ఐడియల్ యూత్ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో 'మరల రారు ఈ జీవితం' అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా మత్తు పదార్థాల వ్యతిరేక ఉద్యమాన్ని చేపడుతున్న సందర్భంగా డిసెంబర్ 29 నుండి జనవరి 7వ తేదీ వరకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. యువతలో నైతిక జాగరణ, అవగాహన కల్పించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని కావలి డిఎస్‌పి వెంకటరమణ తెలిపారు. అలాగే స్థానిక ఐడియల్ బాధ్యులు మునాఫ్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన యువత డ్రగ్స్, మద్యానికి బానిసలుగా మారి అమూల్యమైన జీవితాలను నిర్వీర్యం చేసుకుంటున్నారని తెలిపారు. జాతీయ నేర గణాంకల నివేదిక ఎన్.సి.ఆర్.బి. రిపోర్ట్ ప్రకారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం, మద్యపాన వ్యసనం వల్ల 2021లో రాష్ట్రంలో 8067 ఆత్మహత్యలు నమోదు అయ్యాయని, ఈ జాబితాలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ 6వ స్థానంలో ఉన్నారన్నారు. దేశంలో 70-85శాతం మహిళలపై నేరాలు మద్యపానం కారణంగా సంభవిస్తున్నాయన్నారు. 3 కోట్ల 56 లక్షల మంది భారతీయ యువకులు మాదక ద్రవ్యాల వాడకంతో నేరాల పెరుగుదలకు కారకులవుతున్నారని తెలిపారు. యువత 31 డిసెంబర్ రాత్రి మద్యం సేవించి బైక్ రైడింగ్ చేస్తూ యాక్సిడెంట్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమానికి ఐడియల్ యూత్ మూవ్‌మెంట్ జిల్లా అధ్యక్షులు ఇందుల్ల, ఎస్ఐఒ జిల్లా అధ్యక్షులు అజహారుల్లా సభ్యులు, ఇమ్రాన్, తాహిల్, తారీక్, ఇస్మాయిల, హుమాయున్, అలీ, కుత్బ్, షఫీ పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిఎస్‌పి వెంకటరమణ

మేకపాటికి శుభాకాంక్షలు



ప్రజాశక్తి-సీతారామపురం : ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డిని బ్రాహ్మణపల్లిలోని ఆయన నివాసం వద్ద మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరురాజు మండలంలోని 14 పంచాయతీల్లో ఉన్న తన భారీ అనుచరగనంతో వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఉదయగిరి నియోజకవర్గం నుండి ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని గతంలో కంటే సీతారామపురం మండలంలో రెట్టింపు మెజారిటీని తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉంటేనే పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతారని సామాన్యులకు కూడా న్యాయం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించాలని రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో తమ అనుచరులు ఉన్నారని వారి ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైసిపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వైసిపి గెలుపు కోసం నిరంతరం పని చేస్తామన్నారు. కార్యక్రమంలో చిన్ననాగంపల్లి సర్పంచ్ మునగల రామచంద్రారెడ్డి, గండిపాలెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య, మాజీ సర్పంచులు రేనాటి సుధాకర్, ఎం.శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కొండారెడ్డి, దయాకర్, వెంకటేశ్వరరాజు, రేనాటి రమణయ్య, వైసిపి జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దుకృష్ణమరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని మైపాడు గ్రామంలో యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రెయిన్‌బో హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు వైద్యసేవలను వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా యువ నాయకుడు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి విచ్చేసి అభిమానుల మధ్య కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రెయిన్బో హాస్పిటల్ సూపరెంటెంట్ పి.సునీల్ కుమార్ మాట్లాడుతూ మైపాడు గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం సంతోషకరంగా ఉందన్నారు. తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎన్నో ఉచిత మెడికల్ క్యాంపులు ప్రజలకు వైద్యం అందించారన్నారు. రెయిన్బో హాస్పిటల్ మెడికల్ సూపరెంటెంట్ పి.సునీల్ కుమార్, హాస్పిటల్ మేనేజర్లు పి.బాలాజీ, కె.ప్రవీణ్, మైపాడు సర్పంచ్ సంగం వెంకయ్య, ఎంపిటిసిలు గంపల సుబ్రమణ్యం, కూనింగారి రమణయ్య, శివాలయం చైర్మన్ కనుపూరు సురేంద్ర, మాజీ ఎంపిటిసి శ్రీహరికోట ప్రసాద్, లేటి నరేష్, చీమకుర్తి శ్రీనివాసులురెడ్డి, డాక్టర్లు పాల్గొన్నారు.


కళ్యాణ్‌రెడ్డిడ్డిని సన్మానిస్తున్న నాయకులు

వినూత్న రీతిలో అంగన్‌వాడీల నిరసన


వెల్లంటిలో దున్నపోతుకు అర్జీనిస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-నెల్లూరు : తమ సమస్యల పరిష్కారానికి నెల్లూరు రూరల్ మండలంలోని పాతవెల్లంటి గ్రామంలో ఆదివారం అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20రోజులుగా తమ సమస్యల పరిష్కారానికి వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేస్తుంటే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. తమకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. తామేమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నామన్నారు. తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించేంత వరకూ తాము నిరవధిక సమ్మె చేపడతామని ఉద్ఘాటించారు. అంగన్‌వాడీలు పాదర్తి నాగభూషణమ్మ, విజయలక్ష్మీ, యశోద, పద్మమ్మ, సమతమ్మ, సిఐటియు నాయకులు పూడిపర్తి జనార్ధన్, పాదర్తి మస్తానయ్య, జువ్వల పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గత 20 రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె చేస్తున్న ఆత్మకూరులోని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదివారం తమ నిరసన వినూత్న తరహాలో చేపట్టారు. ప్రభుత్వం తమ సమస్యలు పట్టించుకోవడం లేదనే అభిప్రాయం కలిగేలా దున్నపోతుకు వినతి పత్రం అందజేసి ఇప్పుడైనా తమ సమస్యను పరిష్కరించాలంటూ వినూత్న తరహాలో నిరసన తెలియబరిచారు. న్యాయమైన తమ సమస్యలపై ప్రభుత్వం దున్నపోతుపై వర్షం పడినట్టుగా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా దున్నపోతుకు అర్జీ ఇచ్చే కార్యక్రమం చేపట్టినట్లు ఆత్మకూరు ప్రాజెక్ట్ కార్యదర్శి రాధా తెలిపారు. వీరి నిరసనకు మద్దతుగా సిఐటియు గౌరవాధ్యక్షులు డేవిడ్‌రాజు, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్యలు పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆత్మకూరులో...

రైతు మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఎపి రైతుసంఘం 18వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రైతు సంఘం నాయకులు ఎస్‌కె షాన్వాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని మైపాడులో రైతు సంఘం రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 8, 9, 10 తేదీల్లో రాజమహేంద్రవరంలో జరిగే 18వ రాష్ట్ర మహాసభలను అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. జనవరి 2వ తేదీ సంతపేటలో నిర్వహించే రైతు మహాసభలో అందరూ పాల్గొనాలన్నారు. ఈ సభలలో రాష్ట్ర నాయకులు అందరూ పాల్గొంటారని, ముఖ్యంగా జిల్లాలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చిస్తామన్నారు. జిల్లాలో వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసారని తెలిపారు. చాలీచాలని నీళ్లు అందించి రైతులకు కంటతడి తెప్పిస్తున్నారన్నారు. కాలువల్లో పూడికతీత లేక పోవడం వల్ల వచ్చే కొన్ని నీళ్లు కూడా సక్రమంగా రైతులకు అందడం లేదన్నారు. తుపాన్ ప్రభావంతో రైతులు ఎంతగానో నష్టపోతే పంటను అంచనా వేసి నష్టపరిహారం చెల్లించిన దాఖలాలు ఈ ప్రభుత్వం ఎందుకు తీసుకోలేదు అర్థం కావడం లేదన్నారు. తూ.తూ. మంత్రంగా కేంద్ర బృందం పర్యటించి ఇప్పటివరకు నష్టాన్ని వేసిన పాపాన పోలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని చిన్నచూపు చూస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అఖిలపక్షం రైతు సంఘం జిల్లా కన్వీనర్ గంగపట్నం రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.





బాలకొండయ్యకు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మ కూరు అర్బన్

ఎపిఎస్‌పిడిసిఎల్ సంస్థలోరికార్డు అసిస్టెంట్‌గా, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యుఇఇయు) డివిజన్ కార్యదర్శిగా సుదీర్ఘకాలం విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన యు.బాలకొండయ్యను సన్మానించారు. సంస్థ పురోగతికి ఎనలేని సేవలందించి కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మిక నాయకుడిగా పనిచేసి మంచిపేరు సంపాదించుకున్నారని, సిఐటియు జిల్లా నాయకులు జివి శివప్రసాద్, మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య అన్నారు. బాలకొండయ్య దంపతులను ఆత్మకూరు సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహేష్ రెడ్డి, ఎస్‌కె మస్తాన్, సిహెచ్ నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి, పెంచలరావు, బాబు, ఓంకార్, తదితరులున్నారు.

హామీలు నెరవేర్చని వైసిపి


ప్రజాశక్తి-ఇందుకూరుపేట



వైసిపి ప్రభుత్వం 2019 ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఎన్నో హామీలను నెరవేర్చలేదని కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని జగదేవిపేట గ్రామంలో ప్రతీఅడుగు ప్రజల కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైసిపి ప్రభుత్వ పాలన 85శాతం ఫెయిల్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. టిడిపి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్న వారికి టిడిపి ఫ్లాగ్‌ను అందించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాల 9నెలలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన మాటను జగన్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు. జిల్లాల వారీగా ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను మరిచారన్నారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన 730 పథకాల్లో కేవలం 20 పథకాలు మాత్రమే అమలులో. ఉన్నాయని తెలిపారు. ప్రజలకు గాలి మాటలు చెప్పి అధికారంలోకి రాగానే ప్రజలను ఏమార్చారన్నారు. సిపిఎస్ రద్దు, అమరావతి రాజధాని కొనసాగింపు, పోలవరం పూర్తి వంటి హామీలను నెరవేర్చలేదన్నారు. కేవలం నెల్లూరు జిల్లాకు 35 రకాల హామీలు ఇచ్చి మరిచారన్నారు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించి చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరిస్తానని, రూ.22కోట్ల బకాయిలను చెల్లిస్తానని ఎప్పటికీ వాటి ఊసే జగన్‌మోహన్ రెడ్డి ఎత్తలేదన్నారు. ఇచ్చిన అనేక హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి గెలుపు తథ్యమన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, కూకటి వెంకటేశ్వర్లురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-ఉదయగిరి :



కేంద్ర మంత్రి నారాయణ రాణేకు ఆదివారం మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు సాదర స్వాగతం పలికారు. కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి నారాయణ రాణే సతీసమేతంగా శ్రీవారి దర్శనార్థం తిరుపతికి వచ్చిన సందర్భంగా ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన సాదరంగా వారిని ఆహ్వానించి సన్మానించారు. అనంతరం బొల్లినేని వెంకట రామారావు ఇచ్చిన ఆతిథ్యంలో పాల్గొన్నారు. కొంతసేపు దేశ జిల్లా రాజకీయ పరిస్థితుల గురించి చర్చించుకున్నారు. మెట్టప్రాంత నియోజకవర్గ అభివృద్ధి నిరుద్యోగ నిర్మూలన వలసలు అరికట్టేందుకు పరిశ్రమలు నెలకొల్పాలని కేంద్ర మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రికి బొల్లినేని నియోజకవర్గం ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

బహిరంగ ప్రదేశాల్లో కేక్ కటింగ్ నిషేధం

ప్రజాశక్తి-కావలి : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో కేక్ కటింగ్ చేయకూడదని, బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించామని డి.ఎస్.పి. వెంకటరమణ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎవరి ఇళ్లల్లో వారు కొత్త సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కోవూరు సిఐగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు సర్కిల్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా టివి శ్రీనివాసరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా ఎసిబిలో సిఐగా పనిచేస్తున్న శ్రీనివాసరావు కోవూరు సిఐగా నియమితులయ్యారు. ఆదివారం ఆయనను కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్, ఇందకూరుపేట ఎస్ఐ వీరేంద్ర బాబులు కలిసి ప్రత్యేకంగా అభినందించారు. సర్కిల్లో శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. కోవూరు సర్కిల్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట మండలాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోవూరు సిఐ శ్రీనివాసరావు తెలిపారు.

పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్

ప్రజాశక్తి-ఉదయగిరి



మార్కెట్ ధరకు అనుగుణంగా నష్ట పరిహారం చెల్లించాలని ఆదివారం కుర్రపల్లి గడ్డ రోడ్డుపై రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి వెంబడి భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారులు ఎటువంటి సంప్రదింపులు చేయకుండానే ఎకరాకు రూ.20 లక్షలు ఉండగా కేవలం 1.44 రూపాయలు అసంబద్ధంగా చెల్లించడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులకు న్యాయబద్ధమైన పరిహారం చెల్లించాలని కోరారు.

3నుంచి ఎఐటియుసి సమ్మె

ప్రజాశక్తి-కావలి రూరల్


మాట్లాడుతున్న నాయకులు

ఎఐటియుసి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జనవరి 3వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఎఐటియుసి నియోజకవర్గ కన్వీనర్ ఎండ్లూరి రవి, గౌరవ అధ్యక్షులు కొప్పర్తి నాగరాజు, పట్టణ అధ్యక్షులు ఎండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి తన్నీరు వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని రైల్వే రోడ్డులోని జర్నలిస్టు క్లబ్‌లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 7వ తేదీన రాష్ట్ర ఎఐటియుసి ఆధ్వర్యంలో గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. అలానే పిఎఫ్‌లు వారికి అందించే వస్తు సామగ్రిని అందజేయాలని, ప్రభుత్వానికి సమ్మె నోటు ఇచ్చినట్లు తెలిపారు. అయితే నోటీసు ఇచ్చిన 10 రోజుల్లోనే ప్రభుత్వం పరిష్కరిస్తామని తెలిపి 20 రోజులు కావస్తున్నా స్పందన లేదన్నారు. అలాగే అవుట్‌సోర్సింగ్, ఆప్కాస్ వారిని పర్మినెంట్ హెల్త్ నిత్యావసర సరుకులు అమలు చేయాలని డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మెలోకి వెళ్తున్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఇంతవరకు నిలబెట్టుకోలేదన్నారు. తమ న్యాయమైన హామీలు నెరవేర్చే వరకు ఈ సమ్మె కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బండారు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులను గౌరవిద్దాం..

ప్రజాశక్తి-కావలి

సమాజంలో వయో వృద్ధుల సంరక్షణ, పోషణ సామాజక భాద్యత అని లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కోరారు. వయో వృద్ధులను గౌరవించి వారి అనుభవాలను, విజ్ఞానాన్ని సమాజానికి అందించాల్సిన భాద్యత మనపై ఉందన్నారు. వృద్ధుల పోషణ, సంరక్షణ కోసం 2007లో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. వృద్ధులను నిర్లక్ష్యం చేసి నిరాదరణకు గురి చేస్తే వారికి మూడు నెలలు జైలు లేదా రూ.5వేలు జరిమానా విధిస్తారని తెలిపారు. నిరాదరణకు గురైన వృద్ధులు లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు పొంది రక్షణ పొందాలని కోరారు.



డిఎస్‌పికి సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

కావలి డిఎస్‌పి ఎం.వెంకటరమణ, సిఐ గిరిబాబులను గండిపాలెం సర్పంచ్ గొల్లపల్లి కల్పన రమేష్ సన్మానించారు. ఆదివారం స్థానిక సిఐ కార్యాలయంలో గండిపాలెం సర్పంచ్ గొల్లపల్లి కల్పన రమేష్ కలిసి ఆయనను సన్మానించి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డి.ఎస్.పి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలలో వివాదాలకు తావు లేకుండా ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించుకుంటూ అవసరమైతే తమ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. నూతన సంవత్సరంలో పంచాయతీలోని ప్రజలు ఆనందంగా ఉండేలా బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జనవరి నుంచి రూ.3వేలు పింఛన్

ప్రజాశక్తి-కోవూరు : జనవరి నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పింఛన్లను రూ.3వేలకు చేస్తున్నారని, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని కోవూరు ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. స్థానిక పచ్చిపాల అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో పింఛన్ల పంపిణీ లేదని, ఇంకా కొన్ని రాష్ట్రాల్లో కేవలం 500 పింఛన్లు ఇస్తున్నారన్నారు. జనవరి నుంచి ఇవ్వబోయే రూ.3వేలు పెన్షన్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, గృహసారథులు తప్పక భాగస్వాములు కావాలన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని పీఠం ఎక్కించాలనే లక్ష్యంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మనంగా కేక్ కట్ వేసి ఆదివారం ఉత్సాహంగా ప్రీ నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. రానున్న ఎన్నికలకు సంబంధించి నల్గొండ జిల్లాకు చెందిన గద్దర్ పాడిన ఒక వినూత్న గేయాన్ని ఆదివారం వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజిత్‌కుమారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఎఎంసి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపిపి టి.పార్వతి, వైస్ ఎంపిపి నరసిం హులు రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత సంగీతకుమారెడ్డి, ఉపసర్పంచ్ అహ్మద్, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైసిపి నేతలు అతిపల్లి అనూర్‌రెడ్డి, సాయి యశ్వంత్‌రెడ్డి, యుగదీష్, డిఎల్‌డిఎ డైరెక్టర్ దినేష్రెడ్డి, ఎంపిటిసి విజయ సేనారెడ్డి, సుధీర్‌రెడ్డి, రాజగోపాల్, జుబేర్ బాషా, శ్రీనివాసులురెడ్డి, తదితరులున్నారు.

అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులా..



ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ రివర్స్ విధానాలు, కక్షసాధింపులకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని, ప్రశ్నించే హక్కును ప్రభుత్వమే హరించేస్తోందని, అక్రమాలను ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉదయగిరిలో పేదలకు ఇళ్లకు ఉపయోగించాల్సిన సబ్సిడీ సిమెంట్‌ను హౌసింగ్ అధికారి హర్షవర్ధన్ రెడ్డి సొంత భవన నిర్మాణానికి ఉపయోగిస్తూ మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావు తదితరులకు అడ్డంగా దొరికిపోయారని తెలిపారు. కాలనీ ఇళ్లకు ఉపయోగించాల్సిన కంకర, రాళ్లను కూడా ఆ అధికారి సొంత అవసరాలకు తోలుకున్నట్లు గుర్తించారన్నారు. అడ్డంగా దొరికిపోయిన అధికారి మరింత బరితెగించి వైసిపి నేతలతో కలిసి టిడిపి నాయకులపై దాడులకు పాల్పడటం దురదృష్టకర పరిణామమన్నారు. దాడి చేసిన వారిపై కేసులు లేవు కానీ అక్రమాలను బయటపెట్టి, దాడులకు గురైన బాధితులు మాత్రం నిందితులుగా మారిపోయారని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని, పేదల సిమెంటు, కంకర, రాళ్లు అక్రమంగా వినియోగించుకుంటున్న హౌసింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. టిడిపి నాయకుడు మన్నేటి వెంకటరెడ్డి, తదితరులపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-కావలి



కావలి తుమ్మలపెంట బస్టాండ్, ఆటోస్టాండ్‌లో ఆదివారం ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీను ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్‌ను జనసేన ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ కలిసి, వారి సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. తరువాత అళహరి సుధాకర్ మాట్లాడుతూ కావలి ఆటో డ్రైవర్లు ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు. ఇంకో 3నెలలలో జనసేన-టిడిపి ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు. వారికి పార్టీ తరుపున తప్పక న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు.